క్లుప్తంగా

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



బోధన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ విద్యార్థులకు సూచించారు. మైనర్ బాలబాలికలు టూ వీలర్, ఫోర్‌వీలర్ వెహికిల్స్ డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని విజయసాయి హైస్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఐ శ్రీనివాస్, ఎంఈవో నాగయ్య, హెచ్‌ఎం కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

వర్ని: మండలంలోని కోటయ్య క్యాంప్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులకు ఇళ్లు కేటాయించేలా చూడాలని కోరారు.

మార్కెట్ కమిటీ సమావేశం



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం మంగళవారం చైర్మన్ నర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కమ్మర్‌పల్లి, ఏర్గట్లలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మార్కెట్ కమిటీ ఆవరణలో చేపట్టాల్సిన పనులపై సభ్యులు చర్చించారు. అనంతరం మార్కెట్ కమిటీకి సంబంధించి మూడు నెలల ఆదాయ వ్యయాలను కార్యదర్శి చదివి వినిపించారు. వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ మండలం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి రవి, బట్టు చంద్రశేఖర్, పోతు నరేశ్, సురేశ్, కె సుభాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

26న రైతుల సమస్యలపై నిరసనలు

మాక్లూర్: రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బోర్గాం(కె)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు ఉద్యమాలు చేస్తున్న కేంద్రప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. నాయకులు డి బన్నీ, శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ శంకర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు



వేల్పూర్: మండల కేంద్రంలో నియోజకవర్గ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులను వెరిఫికేషన్ చేసిన తర్వాత చేసే బ్యాచ్ లిస్టుపై బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంగళవారం సంతకాలు చేశారు. భీమ్‌గల్ మండలంలో 125, ఏర్గట్లకు 25, మెండోరాకు 16, బాల్కొండకు 73, వేల్పూర్‌కు 28, ముప్కాల్‌కు 24 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

నేడు వార్డు సభలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 20, 24, 19, 17, 32, 7, 2, 13, 26, 33వ వార్డుల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం పేర్కొన్నారు. అర్హులైన వారు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి
- కొనసాగిన గ్రామసభలు



రెంజల్: బాగేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో



నందిపేట: చింరాజ్‌పల్లిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



23వ వార్డులో మాట్లాడుతున్న ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్



వర్ని: నెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న అధికారులు



కారేగాంలో మాట్లాడుతున్న చందూర్ తహసీల్దార్



కమ్మర్‌పల్లిలో అధికారులను నిలదీస్తున్న నాయకులు



సాలూరలో మాట్లాడుతున్న తహసీల్దార్



బోధన్‌లో మున్సిపల్ చైర్ పర్సన్



బాల్కొండ: వేంపల్లిలో..



రెంజల్: దండిగుట్టలో..



రుద్రూర్: అంబం(ఆర్)లో

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గ్రామసభలు మంగళవారం కొనసాగాయి. ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అధికారులకు సూచించారు. నందిపేట మండలంలోని చింరాజ్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ఏవిధంగా చేశారని అధికారులను ప్రశ్నించారు. ఇళ్లు, రేషన్ కార్డులు నాయకులకు ఇచ్చారా, పేదలకు ఇచ్చారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితా నుంచి అనర్హులను తొలగించి అర్హులైన పేదలను చేర్చాలని ఆదేశించారు. ఆంధ్రనగర్, కుద్వాన్‌పూర్, చింరాజ్‌పల్లి, కౌల్‌పూర్, జోర్‌పూర్, మల్లారం, ఉమ్మెడ, బాద్గుణలో నిర్వహించిన గ్రామసభలు అధికారుల నిలదీతల మధ్య కొనసాగాయి. ఆర్మూర్ పట్టణంలోని మూడో వార్డులో నిర్వహించిన సభలో ఫ్లెక్సీపై బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల ఫొటో ఏర్పాటు చేయకపోవడంపై నాయకులు అధికారులను నిలదీశారు. 5, 18, 31వ వార్డులో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, 23వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య పాల్గొన్నారు.

బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం తాళ్లపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయం అందించే లబ్ధిదారుల జాబితాలో అర్హులకు స్థానం లభించలేదని పలువురు ఆరోపించారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.

రెంజల్ మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలు గందరగోళంతో మొదలయ్యాయి. బోర్గాంలో అధికారులను నిలదీశారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జీపీలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి వర్తించే 20 రోజుల హాజరు నిబంధన ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఫొటో లేకపోవడంతో అధికారులపై మండిపడ్డారు.

సాలూర మండలంలోని సాలూర, జాడిజమాల్‌పూర్, సాలంపాడ్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సర్వే సమగ్రంగా లేదని గ్రామస్తులు విమర్శించారు. బోధన్‌లోని ఆచన్‌పల్లిలో నిర్వహించిన వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి, నవీపేట మండలం అనంతగిరిలో నిర్వహించిన సభలో అదనపు కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. బాల్కొండ నియోజవర్గంలో ప్రజాపాలన గ్రామసభల గురించి ఆయా మండలాల తహసీల్దార్లను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎడపల్లి మండలం కుర్నాపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు అధికారులు సమాచారం ఇవ్వకపోవడం, అర్హుల పేర్లు లేకపోవడంపై గ్రామస్తులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సభకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాలో అర్హులకు అనర్హులకు ప్రాధాన్యత ఇవ్వడంపై డొంకేశ్వర్ మండలం గాదేపల్లిలో జరిగిన గ్రామ సభను స్థానిక ప్రజలు బహిష్కరించారు. అర్హులైన పేదలకు కాకుండా పెద్దలకు ప్రాధాన్యం ఇచ్చి జాబితాలో పేర్లు ఇచ్చారని అధికారులతో వాగ్వివాదానికి దిగారు.



నవీపేట: అనంతగిరి సభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ అంకిత్



వేల్పూర్: అక్లూర్‌లో పాల్గొన్న అధికారులు



పోతంగల్: కొడిచర్లలో పథకాల గురించి వివరిస్తున్న అధికారి



డొంకేశ్వర్: గాదేపల్లిలో గ్రామ సభను బహిష్కరిస్తూ జీపీ కార్యదర్శికి లేఖ అందజేస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్యేను నిలదీసిన గ్రామస్తులు

నందిపేట్/ మాక్లూర్: నందిపేట్ మండలంలోని కుద్వాన్‌పూర్‌లో నిర్వహించిన గ్రామసభలో మహిళలు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని నిలదీశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే తమ గ్రామానికి 10 ఇండ్లు కట్టిస్తానని హామి ఇచ్చి నెరవేర్చలేదంటూ ఎమ్మెల్యేను అడిగారు. దీంతో ఎమ్మెల్యే మహిళలు చెప్పింది కొద్దిసేపు విని అక్కడి నుండి వెళ్లిపోయారు. అన్ని ఉన్నవారికే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయా అంటు మాక్లూర్ మండలంలోని అమ్రాద్‌లో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు సభకు హాజరైన ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఆయన అసహనానికి గురై సర్వే చేసిన అధికారులను నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే పథకాలు వర్తించేలా ప్రవర్తించారా అంటూ అక్కడే ఉన్న అధికారులపై మండిపడ్డారు. తనకు రేషన్‌కార్డు మంజూరు చేయాలని కోరుతూ ఓ వృద్ధుడు ఎమ్మెల్యేను కోరాడు.



అమ్రాద్‌లో రేషన్‌కార్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను వేడుకుంటున్న వృద్ధుడు

స్కూల్‌లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



హాస్టల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



భోజన వివరాలు తెలుసుకుంటూ..

- మెనూ ప్రకారం భోజనం లేదని ఆగ్రహం
- హాస్టల్ ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసుల జారీ

నవీపేట: మండల కేంద్రంలోని టీఎస్ ఆదర్శ పాఠశాలను అదనపు కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు రిజిష్టరును, మధ్యాహ్న భోజనాన్ని, బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం లేదని కేర్ టేకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం క్యారట్, గుడ్డు వండాల్సి ఉండగా క్యాప్సికమ్ ఎందుకు వండారని ప్రశ్నించారు. మెనూపై నిర్లక్ష్యం తగదని హాస్టల్ ఇన్‌చార్జి కవితపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో నాగనాథ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

పెర్కిట్: ఆర్మూర్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఎంఈవో రాజ గంగారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుర్బిర్యాల్, ఫత్తేపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల నైపుణ్యాలను, పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో ప్రార్థన చేయించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో రాజగంగారాం

బాధితునికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



మోర్తాడ్: ప్రమాదంలో గాయపడిన శెట్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ లింబన్నను బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో లింబన్న కాలును కోల్పోయాడు. అతని భార్యకు కాలు విరిగింది. దీంతో రూ.20వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే అందించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, నాయకులు నరేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కమ్మర్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన ఒబిడి హన్మంత్ అనారోగ్యంతో మృతి చెందాడంతో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి రూ. ఐదువేలు అందించిన ఆర్థికసాయాన్ని స్థానిక నాయకులు మంగళవారం అందజేశారు. నాయకులు సుంకెటరవి, బుచ్చిమల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, అజ్మత్ పాషా, నిమ్మ రాజేంద్రప్రసాద్, ప్రదీప్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు నాయకుడిపై ఫిర్యాదు

నవీపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకారపు రమేశ్, కుమార్, ప్రసాద్, నర్సింలు, లల్లు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను చంపుతామని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్‌మూర్తిని శిక్షించాలని వేల్పూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సై సంజీవ్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

దత్తాత్రేయ స్వామి బ్రహోత్సవాలు ప్రారంభం



నందిపేట్: మండలంలోని మల్లారంలో ఉన్న దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి ఈ నెల 28 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అయిలాపూర్ నుంచి మల్లారంలోని దత్తాత్రేయ స్వామి ఆలయం వరకు స్వామి వారి పల్లకీ సేవ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హోమం చేపట్టారు. ఈ నెల 28న పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చెక్కుల పంపిణీని బహిష్కరించడం శోచనీయం



వేల్పూర్: బాల్కొండ నియోజవర్గంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీని బహిష్కరించడం శోచనీయమని వేల్పూర్ మండలం కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం వేల్పూర్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలను మీరు బహిష్కరిస్తే ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, దామోదర్‌గౌడ్, రాజేందర్, రమణ, నరేందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత

డొంకేశ్వర్: మండల కేంద్రంలో ఈ నెల 23న నిర్వహించే జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డిని పాఠశాల హెచ్‌ఎం సురేశ్ కుమార్, వీడీసీ కోశాధికారి గంగారెడ్డి మంగళవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

నేటి నుంచి చికిత్సా శిబిరం

బోధన్: సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో బుధవారం నుంచి ఈ నెల 27 వరకు అక్కుప్రెషర్, మాగ్నెటిక్ వైబ్రేషన్ చికిత్సా శిబిరాన్ని నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షుడు అల్లె జనార్దన్, సీఈవో బస్వంత్‌రావు పటేల్ మంగళవారం తెలిపారు. మరిన్ని వివరాలకు 809 6511169 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వరకు ఉత్సవాలు కొనసాగుతాయని సభ్యులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న స్వామి వారి కల్యాణం ఉంటుందని అన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తెడ్డు కిరిటి, నోముల నరేందర్, తెడ్డు రాజన్న, బక్కూరి గోపి, ఏలేటి లింగారెడ్డి, అరుణ్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

బాల్కొండ: జిల్లా కేంద్రంలో ఈ నెల 23న నిర్వహించే 'హలో మాదిగ.. చలో నిజామాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విక్కి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే వరకు పోరాటం చేస్తామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచర్స్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, లింగన్న, అంబర్‌సింగ్, శ్యామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ముత్తెన్న అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు బద్దం నర్సవ్వ, నాయకులు ఉన్నారు.

సభకు బయలు దేరిన ప్రజాసంఘాలు

నందిపేట్: హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విప్లవ నేత లెనిన్ శత వర్ధంతి ఉత్సవాల ముగింపు సభకు మండలం నుంచి ప్రజాసంఘాల నాయకులు మంగళవారం బయలు దేరారు. నాయకులు కె గంగాధర్, మల్లన్న, రాజలింగం, లత, అనంతరావు తదితరులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గేమ్ ఛేంజర్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, పుష్ప-2 (తెలుగు)-10.00
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	డాకు మహారాజు (తెలుగు) - 10.10, 1.15, 4.20, 7.25, 10.30
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం -11.00, 1.45,4.30,7.25, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ - 1.10,7.35 10.35 డాకు మహారాజు (తెలుగు) - 4.30
స్క్రీన్-3	డాకుమహారాజు (తెలుగు) - 11.00, 7.35, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం - 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు) - 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ (హిందీ) - 4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్ (తెలుగు) - 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ (హిందీ) - 10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ (హిందీ) - 12.00 ఆజాద్ (హిందీ) - 3.05, 10.15 పుష్ప-02 (తెలుగు) - 6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,000	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,740	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899